# ఐటీ రంగంలో రాణిస్తేనే భవిత



విజేతలైన వివిధ కళాశాలల విద్యార్థులు

**కాచిగూడ, న్యూస్‌టుడే:** ఐటీ రంగంలో పోటీని తట్టుకుని విద్యార్థులు రాణిస్తేనే భవిత ఉంటుందని టీసీఎస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాలప్రసాద్ పెద్దిగిరి అన్నారు. మంగళవారం కాచిగూడలోని బంకట్‌లాల్ బద్రుకా కాలేజ్ ఫర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (బీబీసీఐటీ) నగరంలోని కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన 'ఎడ్యుథాన్ ఏ4-హావర్ వైబ్ కోడ్ హ్యాకథాన్' పోటీల ప్రారంభానికి హాజరై ఆయన మాట్లాడారు. ఐటీ విద్యార్థులు ఎప్పటికప్పుడు తమలోని ప్రతిభను మెరుగుపర్చుకోవాలన్నారు. ఎఫ్‌టీసీసీఐ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు పంకజ్ దివాన్, బద్రుకా విద్యా సంస్థల కార్యదర్శి శ్రీకిషన్ బద్రుకా, డైరెక్టర్ జనరల్ డా.అభిరామకృష్ణ, డైరెక్టర్ డా.డీవీఎస్ఎస్ మూర్తి, కార్యక్రమ కన్వీనర్ సునీత హాజరై ఆయా విభాగాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.